నమస్తే తెలంగాణ | DISTRICT SUPPLEMENT

# కామారెడ్డి

శుక్రవారం 15 డిసెంబర్ 2023 | FRIDAY, DECEMBER 15, 2023 | KAMAREDDY | పేజీలు : 8 PAGES



బాన్సువాడలో ఆటోలతో ర్యాలీ నిర్వహిస్తున్న డ్రైవర్లు

## బతుకులు ఆటో ఇటో..

**ఆటోలను** నమ్ముకున్న బతుకులు ఆగమవుతున్నాయి. ప్రభుత్వం మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యం కల్పించడంతో తమకు ఉపాధి లేకుండా పోతున్నదని ఆటోడ్రైవర్లు ఆందోళన చెందుతున్నారు. గురువారం పలుచోట్ల ఆటోలతో నిరసన ప్రదర్శనలు నిర్వహించారు. ఉచిత ప్రయాణం కల్పించే 'మహాలక్ష్మి' పథకాన్ని రద్దు చేయాలని వారు డిమాండ్ చేశారు.


రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన చిరుత

## చిరుత మృతి

- రోడ్డు దాటుతుండగా ఢీకొట్టిన వాహనం
- దగ్గి-చాంద్రాయణ్‌పల్లి శివారులో ఘటన
- కళేబరాన్ని స్వాధీనం చేసుకున్న అటవీ అధికారులు

మెయిన్ లో


సాగర్ ప్రధాన కాలువలో ప్రవహిస్తున్న నీరు

## నిజాంసాగర్ నీటి విడుదల

- యాసంగి సాగుకు ఆరు విడుతలుగా..
- ఏప్రిల్ వరకు 11 టీఎంసీల నీటి విడుదలకు నిర్ణయం

3 లో



## బాల్యానికి భరోసా

### బడీడు పిల్లలకు నిర్బంధ విద్య

- బాల కార్మికులకు విముక్తి కల్పించే దిశగా చర్యలు
- బడి బయటి పిల్లల గుర్తింపులో నిమగ్నమైన అధికారులు
- స్కూళ్లకు దూరంగా ఉన్న చిన్నారులపై నజర్
- పాఠశాలల్లో చేర్పించేలా చర్యలు
- జనవరి 11 వరకు కొనసాగనున్న సర్వే
- ఇప్పటికే 35 మంది పిల్లల గుర్తింపు



**బాల్యం** బందీ కాకుండా విద్యాశాఖ భరోసా కల్పిస్తున్నది. వెట్టి చాకిరి నుంచి చిన్నారులకు విముక్తి కల్పించేలా ప్రత్యేక చర్యలు చేపట్టింది. బడీడు పిల్లలు బాల కార్మికులుగా మగ్గిపోకుండా అధికారులు ప్రయత్నాలు చేస్తున్నారు. బడి బయటి పిల్లలను గుర్తించి వారిని పాఠశాలల్లో చేర్పిస్తున్నారు. తద్వారా జిల్లాలో నిర్బంధ విద్య కచ్చితంగా అమలయ్యేలా చూస్తున్నారు. వాస్తవానికి చదువుతోనే బాలల బంగారు భవిష్యత్తుకు బాట పడుతుంది. బాల్యం నుంచే విద్య దిక్సూచిగా నిలుస్తుంది. కానీ పేదరికం, తల్లిదండ్రుల నిరక్షరాస్యత కారణంగా ఎంతోమంది చిన్నారులు చదువుకు దూరమవుతున్నారు. బడిలో ఉండాల్సిన పిల్లలు బాల కార్మికులుగా మారుతున్నారు. ఇలాంటి వారిపై విద్యాశాఖ స్పెషల్‌గా ఫోకస్ పెట్టింది. బాల కార్మికులుగా మారిన చిన్నారులను గుర్తించి, వారిని బడుల్లో చేర్పిస్తున్నది. పుస్తకాలు పట్టాల్సిన చేతులతో పనులు చేయిస్తే చర్యలు తప్పవని ఇటు చిన్నారుల తల్లిదండ్రులకు, అటు పని చేయించుకునే యజమానులకు కౌన్సెలింగ్ ఇస్తున్నారు. తద్వారా బాల కార్మిక వ్యవస్థను నిర్మూలించడమే కాకుండా పేద పిల్లల జీవితాల్లో సరికొత్త వెలుగులు నింపుతున్నారు.

– కామారెడ్డి, డిసెంబర్ 14

వివరాలు 5లో..

## ...అనే నేను




ప్రమాణ స్వీకారం చేస్తున్న ధన్‌పాల్ సూర్యనారాయణ గుప్తా, కాటిపల్లి వెంకటరమణారెడ్డి, పైడి రాకేశ్‌రెడ్డి

**ఉమ్మడి జిల్లాకు** చెందిన ముగ్గురు బీజేపీ శాసనసభ సభ్యులు గురువారం అసెంబ్లీలో ప్రమాణ స్వీకారం చేశారు. నిజామాబాద్ అర్బన్, ఆర్మూర్, కామారెడ్డి ఎమ్మెల్యేలు ధన్‌పాల్ సూర్యనారాయణ గుప్తా, పైడి రాకేశ్‌రెడ్డి, కాటిపల్లి వెంకటరమణారెడ్డిలతో స్పీకర్ గడ్డం ప్రసాద్ ప్రమాణ స్వీకారం చేయించారు.